


మంగళవారం18 నవంబర్ 2025 | పేజీలు : 10

## నూతనంగా వచ్చిన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన ప్రేమానందం



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారినిగా నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎన్. సౌమ్య ని కొండాపూర్ మండల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిషన్,మాజీ డైరెక్టర్, దళిత బహుజన నాయకులు డి ప్రేమానందం, తెర్పోల్ కిషన్, డి,మహేష్ ,అశోక్ తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.



## వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత
# వెంటనే పరిష్కారం చూపాలి

- ముగ్గురు లబ్ధిదారులకు ఉపకరణాల అందజేత
- పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



మిగతా 2లో



## ఇందిరమ్మ ఇండ్ల పురోగతి
# వేగం పెంచాలి

- వంద శాతం గ్రౌండింగ్ కావాలి
- మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి
- స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి
- అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 2లో



## 180 కోట్ల అంచనాతో వైద్య కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

మిగతా 2లో

## వరి ధాన్యాన్ని తేమ లేకుండా ఆరబెట్టి రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి



**బోనస్ తో ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది... టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని తెర్పోల్ గ్రామ సొసైటీ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులకు రైతులు ధాన్యం అమ్మే మోసపోకూడదని రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం బోనస్తో కొనుగోలు చేస్తుందని అలాగే రైతులు వరి ధాన్యాన్ని హేమ లేకుండా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కొండాపూర్ జనరల్ సెక్రటరీ నర్సింలు,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సొసైటీ చైర్మన్లు మాణిక్ రెడ్డి, రాంరెడ్డి, డైరెక్టర్ రాజు ,మాజీ యూత్ ప్రెసిడెంట్ సునీల్, కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్, నాగేష్,మహేందర్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

మిగతా 2లో



## 180 కోట్ల అంచనాతో వైద్య కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

### మెదక్ లో ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి.. శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17: మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకి శంకుస్థాపన భూమి సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణభూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు సోమవారం శంకుస్థాపన జరిపారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడు తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ: "ప్రభుత్వ ప్రాధిన్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారూ . ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వ ముందడుగు వేస్తుందన్నారు. నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపరిండెంట్ సునీత, డిసి హెచ్ ఎస్ శివ దయాల్, ఎంపీపీ హెచ్ ఓ డి రాజశ్రీ, వివిధ,ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

## హీనా బేగం అధ్యక్షతనలో ఉల్లాస్ పైన అవగాహన కార్యక్రమం



కల్హేర్. 17. నవంబర్ ప్రజా జ్యోతి వి ఓ ఓబీ,వి ఓ ఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ఎంపిడిఓ స్పందన దుర్గ, ఎ పి ఎం నర్సింలు , సిఆర్పి, సీసీలు శివనంద్, సంగయ్య, రాములు, గాయప్ప, ఆఫీస్ అకౌంటెంట్ రాము తదితరులు పాల్గొన్నారు ఇట్టి శిక్షణలో ఎంపిడిఓ స్పందన దుర్గ గారికి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హీనా బేగం సన్మానించారు.

# వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత వెంటనే పరిష్కారం చూపాలి

### ప్రజావాణి కి 25 దరఖాస్తులు.

సంగారెడ్డి , నవంబర్ 17,ప్రజా జ్యోతిష ప్రతినిధి :- ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు వినే కార్యక్రమంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలపాలని ,వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత ,వెంటనే పరిష్కారం చూపాలని పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు . సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 దరఖాస్తుల అందాయని తెలిపారు . ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతిపత్రాలు అధికారులతో కలిసి స్వీకరించారు . రెవెన్యూ , పంచాయతీరాజ్ , సంక్షేమ పథకాల అర్హత, మున్సిపల్ సమస్యలు వంటి అనేక అంశాలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ప్రజలు నేరుగా అధికారులను కలుసుకొని తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించడం వల్ల పారదర్శక పరిపాలనకు తోడ్పడుతోందని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని, పేర్కొన్నారు . కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు, సిబ్బంది చురుకుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

సంగారెడ్డి, నవంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- నేడు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాల మేరకు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి వెంటనే చర్యలు చేపట్టి ముగ్గురు లబ్ధిదారులకు అవసరమైన ఉపకరణాలను అందజేశారు.ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను దీర్ఘకాలం వేచి చూడకుండా వేగంగా అందించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తు ందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనను కేసు వారీగా పరిశీలించి, శాఖలతో సమన్వయం చేసి, అవసరానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం, అత్యంత ప్రాధాన్యత గా ఉన్నదని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు. తక్షణ స్పందన పై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, నశాముక్త భారత్ అభియాన్ జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. దాని భాగంగా తేది :18-11-2025 మంగళ వారం, సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో %ఋఖం చీశ్ శీ ణతీబ్రం% ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు.యువతలో మత్తు పదార్థాల మానసిక, శారీరక హానికారక ప్రభావాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిజ్ఞను చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేలా మార్గనిర్దేశం చేయాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం, మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పరిపాలన తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

సంగారెడ్డి , నవంబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. వారి అధ్వర్యంలో గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వేగం పెంచాలి

– టేక్మాల్ ( ప్రజాజ్యోతి) నవంబర్ 17: నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.టేక్మాల్ మండలంలో పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా అన్ని గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించ కుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు.2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని 944 గోడలు పూర్తి చేశారని 673 స్లాబుల స్థాయిలో ఉన్నాయ న్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగింద న్నారు.నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకు వచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకో వాలన్నారు .ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి ఎవరైనా ఇంకా మొదలు పెట్టని వారి ఇండ్లు రద్దు చేసి అవసరం ఉన్న లబ్ధిదారులకు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ఆనిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు ఎంపీడీవో రియాజుద్దీన్, పంచాయతీ సెక్రటరీ బి.రాకేష్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి గ్రీవెన్స్ డే కార్యక్రమం

## ఫిర్యాదుదారుల నుండి ప్రత్యక్షంగా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

## సమస్యల సత్వర పరిష్కారం కోసం సంబంధిత ఎస్ హెచ్ ఓలకు ఫోన్ ద్వారా సూచనలు

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సమస్యలు తలెత్తడానికి గల కారణాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓ లతో ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకూడదని, ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సివిల్ తగాదాల్లో పోలీసు అధికారులు జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు తమ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం దొరకనప్పుడు, మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



# పారదర్శక పాలన కోసమే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 17:**పారదర్శక పాలన కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిహస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యాలయానికి జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు వచ్చి నేరుగా దరఖాస్తులు సమర్పించా రు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా మొత్తం 76 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు.అందులో భూ భారతి 36,ఇందిరమ్మ ఇండ్లు8,పింఛన్లు7, ఇతర 25 ,తో మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదా రులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జె ( ఐ జె యు) యూనియన్ సభ్యత్వ కార్యక్రమం

## మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి

## జిల్లా ప్రతినిధులు శర్మ శ్రీధర్ బుక్క అశోక్ రాగిశెట్టి శ్రీనివాస్



**మనోహరాబాద్, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా టి యు డబ్ల్యూ జె ఐ జె యు మనోహరాబాద్ మండల అధ్యక్షుడు రామాచారి. ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో సోమవారం, ప్రభుత్వ అతిథి గృహంలో మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి, అధ్యక్షతనతో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. తూప్రాన్, మనోహరాబాద్, మండలాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు బస్సు పాస్ ఇంటి స్థలాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతున్నట్లు మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి అన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ముందుండి వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ప్రతి జర్నలిస్టుకు ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన జర్నలిస్టులను కొనియాడారు. గతంలో కూడా చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం 1 లక్ష రూపాయలు వారి కుటుంబాలకు ఇచ్చిన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అని టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు) ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం



**జహీరాబాద్, నవంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన సభ్యత్వ స్వీకరణ. ఈ కార్యక్రమంలో, కాసల నాగరాజు, చైర్మన్,సర్వేందర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, అశోక్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షు లు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు కూడా పాల్గొన్నారు. నేతల సమక్షంలో కమిషన్‌లో చేరారు. ఎం.మహేశ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎం.సంజయ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమిషన్‌లో అధికారికంగా చేరిన సందర్భంగా సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయం కోసం ఎదురు చూస్తున్న ప్రతి పౌరుడి పక్కన నిలబడటమే మా ప్రధాన ధ్యేయం. ఎక్కడ అన్యాయం చోటుచేసుకున్నా అక్కడ మా స్వరం విని పించేందుకు వెనుకాడము. ప్రజలకు న్యాయం సాధించే దిశగా ధైర్యం, నిబద్ధత, కర్తవ్య బోధతో కార్యాచరణ చేస్తాము. సమాజ మార్పుకై శ్రమించడం మా బాధ్యత మాత్రమే కాదు, అది మా ప్రతిజ్ఞ కూడా అని గౌరవంగా పేర్కొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శ్రీ సత్యనారాయణ వ్రతం



## కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు..

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17:** టేక్మాల్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో సోమవారం ఘనంగా సామూహిక సత్య నారాయణ వ్రతాన్ని పూజారి నూతి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో ఆలయ ఆవరణలో సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. వ్రతంలో భాగంగా గణపతి పూజ, కలశస్థాపన, వ్రత కథా ప్రవచనం, భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన నాగుల పల్లి వంశస్తుల ఆధ్వర్యంలో జరిపిం చారు. ఈ వ్రతంలో సుమారు 30 మంది దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నాగులపల్లి వంశస్తులు నారాయణగౌడ్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**అల్లాదుర్గం నవంబర్ 17 (ప్రజాజ్యోతి)** ప్రమాదవ శాత్తు ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాంపూర్ శివారులోని 161 జాతీయ రహదారిపై సోమవారం వెలుగు చూసింది. . పోలీసులు కుటుంబీకుల కథనం ప్రకారం పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని కోలపల్లి గ్రామానికి చెందిన ఆగు హమ్మద్ హుస్సేన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన ఆటోలో ప్రయాణికులను అల్లాదుర్గం రేణుక ఎల్లమ్మ దేవాలయానికి అమ్మవారి దర్శనానికి తీసుకువచ్చాడు. అమ్మవారిని దర్శించుకుని రాత్రి ప్రయాణికులతో తిరిగి వెళు తుండగా మండల పరిధిలోని రాంపూర్ జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా వేసిన వడ్ల కుప్పల ను ఆటో ఢీకొని బోల్తా కొట్టడంతో డ్రైవర్ ఆగు అహ్మద్ హుస్సేన్ పై ఆటో మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు రోడ్డు నిబంధనలకు పాటించకుండా వడ్ల కుప్పలు వేసిన రాంపూర్ గ్రామానికి చెందిన చెట్టుకింది పాపయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.



### వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

**జహీరాబాద్, నవంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సజ్జాపూర్ గ్రామ వాస్తవ్యులు హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు మాణిక్‌రావు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరా సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, చిన్న రెడ్డి, జగదీష్, నాయకులు సత్య ముదిరాజ్, శివప్ప బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్ అధికారులు

#### డ్రైవర్, ఓనర్‌తో పాటు రేషన్ డీలర్ అలివేలమ్మ పై కేసు నమోదు




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** కంచె చేను మేసిన విధంగా ఉంది బొల్లారంలోని ఓ రేషన్ డీలర్ నిర్వాకం, అక్రమార్కులతో కలిసి పేదలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుంది బొల్లారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతి నగర్ కాలనీలో రేషన్ డీలర్ గా ఉన్న అలివేలమ్మ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని అక్రమార్కులతో కలిసి దొంగ చాటుగా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటుంది, నమ్మదగిన సమాచారం మేరకు పౌరసరఫరాల అధికారులు రైడ్ చేసి 37 క్వింటాల రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న ఆటోను పట్టుకుకొని స్థానిక పోలీసులకుఅప్పగించారు, సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ రాజు,ఆటో యజమాని జైపాల్,రేషన్ డీలర్ అలవేలమ్మ పై కేసు నమోదు చేసినట్లు,సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

### ఘనంగా సహస్ర లింగార్చన కార్యక్రమం



**జహీరాబాద్, నవంబర్ 17( ప్రజాజ్యోతి న్యూస్ )** కైలాసగిరి శివాలయం క్షేత్రం నందు కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆ పరమేశ్వరుడికి సహస్ర లింగార్చన కార్యక్రమం జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తట్టు నారాయణ తట్టు విశ్వనాథ్ ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, అల్లాడి నర్సింహులు, గణేష్ స్వామి, నందు స్వామి, మల్లు శివ, నాగేష్, నరేష్, మల్లేష్ నర్సింహా రెడ్డి కార్తీక్ పాల్గొన్నారు.

# విద్యా విజ్ఞానిక సదస్సువిజయవంతం చెయ్యండి

### సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



నారాయణఖేడ్ నవంబర్ 17( ప్రజా జ్యోతి) నారాయణ ఖేడ్ లో 18–20 వరకు జరగనున్న ( విద్యా వైజ్ఞానిక ) సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమహారతి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సంయుక్త%శీ%గ కోరారు. ఈ తక్షిల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రింట్, ఎలక్ట్రికల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ…నేడే మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొని సైన్స్ పేయర్ ను ప్రారంభిస్తారని తెలిపారు..కమిటీలు సమన్వయంలో అందరు పనిచెయ్యాలన్నారు. ఎ చిన్న సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఎ సమస్య వచ్చిన మాదృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ తక్షిల విద్యాలయం చుట్టూ తిరుగుతూ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. నారాయణ ఖేడ్ లో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ పేయర్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల వందలాదిమంది విద్యార్థులు, మార్గదర్శ కులైన ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు. 18వ తేదీ నాడు సాయంత్రం5 గంటలకు నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు . 19 తేదీ నాడు వివిధ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు ప్రదర్శనలు తిలకిస్తారన్నారు. 20వ తేదీ నాడు కూడా ప్రదర్శన తిలకిస్తారని అన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో ఏడు విభాగాలలో దాదాపు 700 విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయన్నారు. మన జిల్లా నుండి ఈ సదస్సుకు ఎంపికైన రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కూడా కనబరిచారన్నారు . ఈసారి కూడా అంతే అద్భుతంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి ప్రదర్శనలు తీసుకొస్తారని వాటిని ప్రత్యేకంగా మూడు రోజులపాటు అందరికీ తిలకించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును అందరు విద్యార్థులు.. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ లింబాద్రి , డి.ఎస్.పి, సి ఐ,యం ఈ ఓ లు విశ్వనాథ్, మన్మధ కిశోర్, నాగారం శ్రీనివాస్, రాములు , రాజశేఖర్ , పిజిహెచ్ఎంలు నర్సింలు పండరి, గోపాల్ యాదవ్ రెడ్డి సైన్స్ ఫెయిర్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, చంద్రశేఖర్‌ఆచార్య రమేష్ నాగనాథ్ ,నిర్వహణలో వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- భారతీయ యువత పాశ్చాత్య సంస్కృతి వల్లే పెడదారి
- ఏ దేశ యువత శక్తివంతంగా ఉంటుందో ఆ దేశం అన్ని రంగాల్లో ముందుంటుంది
- తెలంగాణ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రముఖ్ సుభాష్ చందర్
- వ్యసనానికి బానిసైతే చదువుపై ఏకాగ్రత కుదరదు:ఎస్ఆర్ఎం కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి
- జోగిపేట లో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కు విద్యార్థుల భారీ స్పందన




**అందోలు, నవంబర్17, (ప్రజాజ్యోతి):** భారతీయ యువకులు పాశ్చాత్య సంస్కృతి వల్లే పెడదారిన పడుతున్నారని, యువతను సంస్కృతి హీనులుగా మారుస్తున్న మాదక ద్రవ్యాలకు యువకులు, విద్యార్థులు దూరంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రముఖ్ సుభాష్ చందర్ అన్నారు. స్థానిక జోగిపేట ఎస్ఆర్ఎం కళాశాలలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రముఖ్ సుభాష్ చందర్ విద్యార్థులను ఉద్దేశించి సమావేశంలో ప్రసంగిస్తూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాశ్చాత్య సంస్కృతి వల్లే యువత ఎక్కువగా పెడదారిన పడుతుందని, పాశ్చాత్య సంస్కృతిని యువత దరిచేరనీయకుంటే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఏ దేశ యువత శక్తివంతంగా ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అందుకు భారతదేశమే గొప్ప ఉదాహరణ అన్నారు. భారతదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శత్రు దేశాలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే యువతను మాదకద్రవ్యాలకు దగ్గర చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆ వలలో మన భారతీయ విద్యార్థులు చిక్కుకోవద్దని సూచించారు. దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్తంగా యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వ్యసనానికి బానిసైతే చదువుపై ఏకాగ్రత కుదరదు: ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు దగ్గర అయితే చదువుపై ఏకాగ్రత కుదరక వ్యక్తి చెడు మార్గంలో పయనిస్తాడని, మంచి చెడుల విచక్షణ కోల్పోతాడని, మత్తు పదార్థాలు వ్యక్తిని సమాజం సహించలేని స్థితికి దిగజారుస్తాయని, కుటుంబానికి కూడా చెడ్డ పేరు వస్తుందని సమాజంలో తల ఎత్తుకొని తిరిగే పరిస్థితి ఉండదని గాంజా లేదా డ్రగ్స్ మత్తులో వ్యక్తి ఏం చేస్తున్నారో వారికే తెలియదని, చివరకు సమాజం ఈసడించుకునే వ్యక్తిలా మారతారని అన్నారు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు కూడా మత్తు పదార్థాల కు అలవాటు పడి జీవితాలు పాడు చేసుకుంటున్నారని వాపోయారు. అటువంటి మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది చదువుపై ఏకాగ్రత సాధించాలని తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటూ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి సూచించారు. బజరంగ్దళ్ కార్యకర్తలు తమ కళాశాల వేదికగా 'నషా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని చేపట్టినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి, కరస్పాండెంట్ చంద్రశేఖర్, భజరంగ్ దల్ సంగారెడ్డి జిల్లా సహ ప్రముఖ్ మనోజ్ కుమార్, సురేష్, జోగిపేట విఎచ్ పి ప్రఖండ ప్రముఖ్ కరుణాకర్, జోగిపేట ప్రఖండ బజరంగ్ దళ్ ప్రముఖ్ శ్రీకాంత్, అందోల్ మండల బజరంగ్ దళ్ సంయోజక్ ఆంజనేయులు, హిందూ సంఘాల నాయకులు ప్రభుగౌడ్, రాకేష్ గౌడ్, దత్తు, ప్రవీణ్, విష్ణు, దివాకర్, ప్రవీణ్ లు పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి దామోదర రాజనర్సింహ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17:** మండల పరిధిలోని బొద్మట్ పల్లి గ్రామానికి చెందిన ఎండి. ఇర్ఫాన్ గత కొన్ని రోజులుగా కిడ్నీల సమస్యతో బాధపడుతున్నాడు. ఇతనికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం ఇర్ఫాన్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణమే స్పందించి ఉస్మానియా హాస్పిటల్ సంబంధిత వైద్యులతో తానే మాట్లాడి మెరుగైన వైద్యం కోసం స్వయంగా అంబులెన్స్ పంపించారు. ఇర్ఫాన్ ఆరోగ్యం తన బాధ్యతని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## విద్యార్థిని ప్రవళిక ఆవిష్కరించిన 'మంకీ గన్' తో కోతులను భయపెట్టే కొత్త పద్ధతి.



**జిల్ ర్. 17. నవంబర్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈ ప్రవళిక సొంత తెలివితో మంకీ గన్ తయారు చేసింది. మంకీ గన్ అనేది తుపాకీలను కాకుండా పెద్ద శబ్దాలను ఉపయోగించి పంటలు లేదా ఆస్తి నుండి కోతులను భయపెట్టడానికి రూపొందించినట్లు చెప్పింది.. ఈ పరికరాలు సాధారణంగా కాల్షియం కార్బైడ్, నీరు వంటి రసాయన ప్రతిచర్యను ఉపయోగించి పెద్ద శబ్దాన్ని ఉత్పత్తి అని పేర్కొంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి, పాఠశాలసిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## శివ్వంపేట మండలం పాస్టర్ నూతన కమిటీ నియామకం ప్రెసిడెంట్ గా కృపా చంద్రపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 17:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పాస్టర్స్ నూతన కమిటీని సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది,ఎన్నికి కార్యక్రమానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల చర్చిలకు సంబంధించిన పాస్టర్స్ హాజరు కావడం జరిగింది,మండల పరిధిలోని దుర్గ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి కోరిక మేరకే ఈ నూతన పాస్టర్స్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా అందరూ పాస్టర్స్ అభిప్రాయాల మేరకే అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నవాబుపేట పాస్టర్ కృపా చంద్రపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వైస్ ప్రెసిడెంట్ గా లాజర్(పోతుల బోగుడ), జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ గా ఓబుల్లోజు కరుణాకర్,(ఉసిరిక పల్లి) జాయింట్ సెక్రెటరీ సెక్రటరీగా ఆనంద్ (గుండ్లపల్లి) ట్రెజరర్గా సత్యం,(కొంతానపల్లి) ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు గా మార్కు (శివ్వంపేట) ఏసయ్య (కొత్తపేట), జకర్యా, (అల్లీపూర్),జోన తాను,(అల్లీపూర్),లను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది,ఈ సమావేశంలో మాజీ ప్రెసిడెంట్తి మోతి,శిరోమణి, ఫిలిప్, మిఇతర పాస్టర్లు కూడా పాల్గొన్నారు,

# ఇండ్ల మధ్యలో రైస్ మిల్లు.. తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### రైస్ మిల్లులో నుండి ఇండ్లలోకి ప్రాణాంతక విషసర్పాల సంచారం

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రైస్ మిల్లును వెంటనే మూసివేయాలి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 17**
ఊరి నడి మధ్యలో నెలకొల్పిన ప్రైవేటు రైస్ మిల్ పై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన వున్నా రవీందర్ రైస్ మిల్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైస్ మిల్లుల నుండి వెలువడే ధాన్యం పొట్టు, రసాయనా లు, దుమ్ము, ధూళి వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు.నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తించడం సబబు కాదని వాహన దారులు, ప్రజలు యాజమాన్యాన్ని హెచ్చరించారు. పలు మార్లు ఇదే పరిస్థితి నెలకొన్న కూడా రైస్ మిల్ యజమాని తీరు మాత్రం మారడం లేదు.జనావాసాలు నివసించే ఇండ్ల మధ్యలో రైస్ మిల్లు ఉంది. జనావాసులు నివసించే వారి మధ్య ఉండటంతో అనేక అనారోగ్య సమస్యలు మరియు విషపురుగులు ఇండ్లలోకి రావడం వలన ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎందుకంటే అవి అకస్మాత్తుగా ఇళ్లలోకి ప్రవేశించడం, ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైస్ మిల్ నడుస్తున్నప్పుడు ధాన్యం పొట్టు గాలిలో దుమ్ము, ధూళి,గాలిలో కలిసి వస్తుండడంతో అటువైపు వెళ్లే వాహనదారులకు ప్రయాణికులకు దుమ్ము ధూళి కంట్లో పడుతూ ఇబ్బందిగా మారింది.రైస్ మిల్లులు ప్రమాణాలకు పాతర వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రైస్ మిల్లు నడిచేటప్పుడు అక్కడ ఓ అరగంట నిలబడితే చాలు శరీరంపై సన్నం పొరల దుమ్ము, ధూళితో పేరుకుపోతుంది. ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు, నీళ్లు, ఏ వస్తువు పై గమనించిన సన్నని దుమ్ము పేరుకుపోయి కనిపిస్తుంది. రైస్ మిల్లుల నుంచి వచ్చే దుమ్ము తో, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైస్ మిల్లు యజమాని ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఊరిలో మధ్యలో రైస్ మిల్లును నిర్మించి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, అక్రమ రైస్ మిల్లు నిర్మాణాలకు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.ఇప్పటికైనా అధికారులు జనావాసాలు నివసించే చోటు మధ్యలో ఉన్న రైస్ మిల్లు మూసేయాలంటూ ప్రజలు అధికారులను మరియు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 17**
రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అవుతున్న సహాయ నిధులు నిరుపేదల ప్రజలకు వరంగా మారుతున్నా యని మెదక్ జిల్లా నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి అన్నారు,శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మి ఇటీవల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ఎఫ్ 60 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు పెద్దపట్లూరి మాధవరెడ్డి చేతుల మీదుగా సోమవారం నాడు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పట నుండి అనేకమంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆవుల రాజిరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు,ఆవుల రాజిరెడ్డి ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరిస్తున్నారని మాధవరెడ్డి అన్నారు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దొంతి రెడ్డి నరసింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,నాయకులు దొంతి రెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, కుంటి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు,

## ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తూప్రాన్, ప్రజాజ్యోతి, నవంబర్ 17:** సైబర్ మోసాల పై యువత అవగాహనతో పాటు అప్రమ త్తత అవసరమని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ అన్నారు. ఈ సందర్భ ంగా సిఐ మాట్లాడుతూ సైబర్ మోసాల పై ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాల న్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతు న్నాయన్నా రు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి, డబ్బులు సాధిస్తున్నారని, ప్రజలు వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితు లతో పంచుకో వద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకు ఉండాలన్నారు. కొత్త వ్యక్తుల మాటలను నమ్మ రాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్‌ఫ్రీ 1930 దయల్ చేయాలన్నారు.

## జీవితాలను నాశనం చేసుకోకండి....



**కల్హే ర్. 17. నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాని మండల కేంద్రమైన కల్హే ర్. ఎస్సై రవి గౌడ్ మాట్లాడుతూగ్రామాల్లో పట్టణాల్లో యువత ఆన్లైన్ బెట్టింగ్ మోసాలకు బలికాకుండా జాగ్రత్త పడాలి. డబ్బు మోజులో పడి అత్యాశకు వెళ్లి చాలామంది యువకులు ఆన్లైన్ బెట్టింగ్ జోలికి వెళ్లి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి వాటి పట్ల జాగ్రత్త లు పాటించి తమకు తాము నియంత్రణ పాటించాలని పోలీస్ శాఖ సూచిస్తుంది. ఎవరైనా ఈ బెట్టింగులకు పాల్పడే విధంగా ప్రోత్సహి ంచినా లేదా దగ్గరుండి బెట్టింగ్ జరిపించినా తమకు ఫిర్యాదు చేయాలి. అలాగే రైతు బంధు, పీఎం కిసాన్ డబ్బులు పడతాయని రైతులకు ఆశ చూపే సైబర్ మోసగాళ్ల కాల్స్ కు స్పందిస్తే బ్యాంక్ ఖాతాలో డబ్బులు ఖాళీ అవుతాయి. 1930 నంబర్ కు కాల్ చేసి పోలీస్ స్టేషన్ లో తమ దృష్టికి తీసుకురావాలి.



# లింగా కృత ఆకారంలో శ్రీ సహకార ఆంజనేయ స్వామి దర్శనం

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 17** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో తెలంగాణ ప్రాంతంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీ పరిధిలోగల దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం ఈ సంవత్సరం కార్తీక మాసంలో ప్రతిరోజు భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది,ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతంలోని భక్తులే కాకుండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుండి కూడా వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటున్నారు,ఈ కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో శ్రీ సహకార ఆంజనేయ స్వామి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు లింగా కృత ఆకారంలో దర్శనం ఇవ్వడం జరిగింది,వేలాదిమంది దంపతులు ఈ కార్తిక మాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాల మండపంలో దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయిని ఆంజనేయ శర్మ,ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ ఆధ్వర్యంలో వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు,ఈ సంవత్సరం అంచనాలకు మించి భక్తులు రావడంతో దేవస్థానం పాలకమండలి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది,వేలాది మంది గా వస్తున్న భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరుగుతుంది,ప్రతిరోజు భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్య నిర్వహణ అధికారి సారా శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు,పెద్ద ఎత్తున వస్తున్న భక్తులు అభిషేకాలు అర్చనలు చందనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,ఈవో సారా శ్రీనివాస్ మాట్లాడుతూ చాకరి మెట్ల,దేవస్థానం అభివృద్ధితోపాటు,అన్నదాన వితరణకు దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు,ఈ విషయంలో దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ప్రత్యేకంగా చొరవ తీసుకొని దేవస్థానం అభివృద్ధి తో పాటు,భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్నదాన వితరణ కోసం ప్రతిరోజు దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ,అర్చకులు దేవి శ్రీ శర్మ,శ్రీ వాత్సవ శర్మ,శ్రీ హర్ష శర్మ,జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,సిబ్బంది తదితరులు ఉంటున్నారు,



# ఇందిరమ్మ ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి

**నారాయణఖేడ్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మానూర్ మండల పరిధిలోని దూదగోండ గ్రామంలోని షన్నూబి బశుమియా ఇందిరమ్మ ఇల్లు, అదే గ్రామ పంచాయతీ చెందిన గట్టు లింగంపల్లి గ్రామంలోని శాంతబాయి, రాజు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అనంతరం దుదాగొండ గ్రామానికి చెందిన 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను మరియు ఖేడ్ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీ నీ విడి కాంగ్రెస్ పార్టీలోకి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని, దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే



సూచించారు.

ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు.

ఇప్పుడు మన నియోజకవర్గానికి3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు. నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

గత కొద్ది రోజుల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేయిల భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు అంత మెజార్టీని నవీన్ యాదవ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపినారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు, హౌసింగ్ అధికారులు దూదగొండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెటెరో కంపెనీ కాలుష్యంపై దోమడుగు గ్రామ ప్రజల ధర్నా

**సంగారెడ్డి , నవంబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలం, దోమడుగు గ్రామం లోని నల్లకుంట చెరువును విషపూరితం చేస్తున్న హెటిరో డ్రగ్స్ (యూనిట్-1) కంపెనీకి వ్యతిరేకంగా, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు భారీ నిరసన ధర్నా నిర్వహించారు.

**ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు:**

తమ గ్రామానికి రసాయన వ్యర్థ జలాలు వస్తున్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామ పరిధిలోని నల్లకుంట చెరువు రసాయన నీళ్ల కారణంగా ఎర్రగా మారిపోయిందని వారు తెలిపారు. హెట్రో కంపెనీ వ్యర్థ జలాలు తమ చెరువులో కలుస్తున్నాయని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. **పీసీబీ అధికారులపై ఆగ్రహం:** నిరసన సందర్భంగా తమ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన కాలుష్య నియంత్రణ మండలి రాంచంద్రపురం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కుమార్ పాఠక్ గారితో దోమడుగు గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. అనంతరం, తమ ఆవేదనను తెలియజేస్తూ, నిరసనకారులు కలుషిత జలాలను అధికారిపై పోసే ప్రయత్నం చేశారు. దీంతో కలెక్టరేట్ వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

**నిరసన ప్రదర్శన:** కాలుష్య నియంత్రణపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ గ్రామస్తులు కలెక్టరేట్ ముందు బైఠాయించారు. కలెక్టర్‌కు వినతి: ధర్నా అనంతరం, గ్రామ ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి, తమ కాలుష్య సమస్యను, డిమాండ్లను వివరిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. అందుకు కలెక్టర్ గారు మాట్లాడుతూ సమస్య పరిష్కానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

**కాలుష్యం తీవ్రత:** హెటిరో డ్రగ్స్ యూనిట్ 1 కంపెనీ వదులుతున్న విష రసాయనాల కారణంగా నల్లకుంట చెరువుతో పాటు భూగర్భ జలాలు పూర్తిగా విషతుల్యం అయ్యాయి. కాలుష్యపు ఘాటైన వాసనల వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

?ఆర్థిక నష్టం: కలుషిత నీరు కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. అలాగే, ఆ నీటిని తాగి పాడి పశువులు, దూడలు చనిపోతున్నాయి, రైతులు మరియు పాడి పశుపోషకులు తీవ్రంగా నష్టపోతున్నారు.

?ఆరోగ్య భయం: కాలుష్యం వల్ల గ్రామంలో క్యాన్సర్, కిడ్నీ, గుండె జబ్బులు వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు పెరిగాయని, చిన్న పిల్లల ఆరోగ్యం కూడా దెబ్బతింటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

?తక్షణ డిమాండ్లు:

1. ఈ ప్రాంతంలో కాలుష్యానికి కారణమవుతున్న హెటిరో డ్రగ్స్ యూనిట్ - 1 పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలి.
2. కాలుష్యాన్ని వెదజల్లుతున్న కంపెనీ యాజమాన్య ప్రతినిధులపై కఠిన చర్యలు (కేసులు, అరెస్టు) తీసుకోవాలి.
3. కాలుష్యం వల్ల నష్టపోయిన గ్రామ ప్రజలకు, రైతులకు, పశువుల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలి.
4. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న పీసీబీ ఉన్నతాధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి.?ప్రభుత్వం తమ సమస్యను వెంటనే పరిష్కరించి, కాలుష్య కాసారంగా మారిన తమ గ్రామాన్ని, నీటి వనరులను, వ్యవసాయాన్ని కాపాడాలని దోమడుగు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో దోమడుగు గ్రామ కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్లు బాల్ రెడ్డి, మంగయ్య, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, స్వేచ్ఛారెడ్డి, అఖిల, జయమ్మ, చింతల రాజు, శ్రీధర్, జంగా రమేష్, సత్తిరెడ్డి, యాదగిరి, శ్రీను పాల్గొనగా,

టి పి జె ఏ సి జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్, నాయకులు ఆర్. లక్ష్మి,చంద్రారెడ్డి, బి సి జె ఏ సి జిల్లా చైర్మన్ ప్రభు గౌడ్, కన్వీనర్ మల్లికార్జున్ పాటిల్, నాయకులు విశ్వపతి, సుధాకర్ గౌడ్ మంగా గౌడ్ మానస స్వప్న సుమిత్ర మంజుల గౌడ్ , గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మద్దతు తెలిపారు.